తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

ఆదివారం

18 అక్టోబర్ 2026






మిగతా 10లో..

## ఎల్‌నినోను ఎదుర్కొందాం..

# కరువును పారద్రోలుదాం

- నీటిని పొదుపు చేద్దాం.. ప్రకృతిని పరిరక్షిద్దాం
- సంప్రదాయ పండుగల పరమార్థాన్ని భావితరాలకు అందిద్దాం

**పెద్ద శంకరంపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):** ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వల్ల మన ప్రాంతంలో కరువు ఛాయలు కమ్ముకుంటున్నాయి. ఈ క్లిష్ట సమయంలో మనమందరం బాధ్యతాయుతంగా, మెలకువగా ఉంటూ ప్రతి వస్తువును అత్యంత జాగ్రత్తగా పొదుపు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ నేపథ్యంలో పలు విషయాలను అందరితో పంచుకోవాలని ఆశిస్తున్నాను.

**నీటి పొదుపు.. ఆహార పరిరక్షణ...**

నీరు జీవనాధారం. ప్రతి చుక్కను వృథా చేయకుండా పొదుపు చేయాలి. తాగునీటిని వీలైనంతవరకు కాచి, చల్లార్చుకుని లేదా వడబోసి సురక్షితంగా నిల్వ చేసుకోవాలి. అవసరమైతే నీటి శుద్ధి పరికరాలు లేదా క్లోరిన్ బిళ్లలను ఉపయోగించాలి. నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వృథా చేయకూడదు.

ఆహారాన్ని వృథా చేయకూడదు. వండిన ఆహారం త్వరగా పాడవకుండా చల్లని ప్రదేశాల్లో లేదా ఫ్రిజ్‌లో భద్రపరచుకోవాలి. సాధ్యమైనంత వరకు అవసరానికి తగినంత మాత్రమే వండుకోవాలి. బియ్యం, పప్పు దినుసులు, నూనెలు వంటి నిత్యావసర వస్తువులను తేమ తగలకుండా గాలి చొరబడని డబ్బాల్లో నిల్వ చేసుకోవాలి. కరువు కాలంలో ఇబ్బందులు ఎదురుకాకుండా కొద్ది నెలలకు సరిపడా రేషన్‌ను పద్ధతి ప్రకారం ప్రణాళిక చేసుకుని దాచుకోవాలి. పురుగులు పట్టకుండా వేపాకులు లేదా తగిన జాగ్రత్తలు పాటించాలి.

**ప్రత్యేక పూజలు.. ఐక్యతతో ముందుకు...**

ఈ విపత్కర కరువు పరిస్థితిని సులభంగా ఎదుర్కొనేం

# ఎండిన వరి పంటలు..రైతుల కంట కన్నీరు!

- పంట పొలాలలో నీరు లేక పశువులకు మేతగా మారిన ఘటనలు చోటుచేసుకుంటున్నాయి
- సాగునీరు లేక ఎండుతున్న పంటలకు..ఎకరాకు రూ.40వేల పరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కురువ,రామయ్య,డిమాండ్..





**మహమ్మదాబాద్, అక్టోబర్ 17(జనంసాక్షి):** మండలంలోని పలు గ్రామాల్లో సాగునీటి కొరతతో వరి పంటలు ఎండిపోతున్నాయి. పంట చేతికొచ్చే సమయంలో నీరందక పొలాలు ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి సాగు చేసిన పంటలు కళ్ల ముందే వాడిపోతుండటంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చుల కోసం వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులకు పంట నష్టం తీరని భారంగా మారింది. నీరు లేక పంటలు పూర్తిగా ఎండిపోవడంతో కొన్ని చోట్ల రైతులు చేసేదేమీ లేక పశువులను పొలాల్లోకి వదిలి మేత మేపుతున్నారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, సాగునీటి కొరత కారణంగా పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయించాలని కోరుతున్నారు.

**ప్రభుత్వం నష్టపరం చెల్లించి రైతులను ఆదుకోవాలి..**

గాధిర్యాల్ గ్రామానికి చెందిన రైతు కురువ రామయ్య, ఈసీజన్‌లో మూడు ఎకరాల్లో వరి సాగు చేయగా, నీటి కొరత కారణంగా రెండు ఎకరాల్లో పంట పూర్తిగా ఎండిపోయింది. దీంతో చేసేదేమీ లేక ఎండిన వరి పంటను పశువుల మేతగా వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రామయ్య, 1ఎకరా వరి పంటకు కష్టపడి నీటిని అందిస్తూ పంటను సాగు చేస్తున్నాడు, మిగతా 2, ఎకరాలకు నీళ్లులేక పంట ఎండిపోయింది. దీంతో సుమారు రూ. 1, లక్ష వరకు నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడి వృథా కావడంతో ఆర్థికంగా తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. వెంటనే అధికారులు ఎండిన వరి పంటను పరిశీలించి, ఎకరాకు 40,వేలు నష్టపరిహారం చెల్లించి, ఆదుకోవాలని ప్రభుత్వంని కోరారు.



రైతు కురువ రామయ్య, గాధిర్యాల్ గ్రామం

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి యువత నడుం బిగించాలి

- యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
- పోలీసుల బైక్ ర్యాలీ.. ఐఐటీలో ఘన స్వాగతం
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




**సంగారెడ్డి బ్యూరో ,అక్టోబర్ 17(జనంసాక్షి):** మాదకద్రవ్యాల మహమ్మారిని సమాజం నుంచి తరిమికొట్టడంలో యువత కీలక పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పిలుపునిచ్చారు. 'ఏక్ థా దివాస్' కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌లోని ఐసీసీసీ నుంచి గుజరాత్‌లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వరకు నిర్వహిస్తున్న ఆల్ స్టేట్స్ పోలీస్ బైక్ ర్యాలీకి ఐఐటీ హైదరాబాద్‌లో ఘన స్వాగతం పలికారు.

అనంతరం ఈగల్ బృందం ఆధ్వర్యంలో ఐఐటీ హైదరాబాద్‌లో నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడారు. మాదకద్రవ్యాల వినియోగం యువత ఆరోగ్యం, భవిష్యత్తు, కుటుంబ జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. వ్యసనానికి బానిసలైన వారు వ్యక్తిగతంగా నష్టపోవడమే కాకుండా, సమాజానికి కూడా హాని కలిగిస్తారని పేర్కొన్నారు.

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటంతో పాటు, తమ స్నేహితులు, తోటి విద్యార్థులు వాటి బారిన పడకుండా అవగాహన కల్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి





యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు క్రియాశీలక పాత్ర పోషించాలని అన్నారు.

ఈగల్ బృందం డీఎస్పీ పుష్పన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్, ఎంఎన్ఆర్ విశ్వవిద్యాలయ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించుకుని, మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సందేశమిచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐఐటీ హైదరాబాద్ డీన్లు డాక్టర్ ప్రశాంత్ కుమార్, డాక్టర్ ప్రేమ్ పాల్, డీఎస్పీలు, పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎన్నికల హామీల వైఫల్యంపై యువమోర్చా నిరసన ర్యాలీ



**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 17(జనంసాక్షి):** ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ భారతీయ జనతా యువమోర్చా సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. సంగారెడ్డి ఐబీ నుంచి కొత్త బస్టాండ్ వరకు సాగిన ఈ ర్యాలీలో యువమోర్చా నాయకులు, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

**5 ప్రధాన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం...**

2023 మే 8న ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రకటించిన యువత డిక్లరేషన్‌లోని ఐదు ప్రధాన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని నాయకులు విమర్శించారు. తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నెలకు రూ. 25వేల పింఛను, అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జూన్ 2న ఉద్యోగ నియామక పంచాంగం విడుదల, అర్హులైన నిరుద్యోగులకు నెలకు రూ. 4 వేల భృతి వంటి హామీలను అమలు చేయలేదని ఆరోపించారు.

అలాగే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను యూపీఎస్సీ తరహాలో పారదర్శకంగా తీర్చిదిద్దడం, విద్యా రుసుముల తిరిగి చెల్లింపు బకాయిలను పూర్తిగా చెల్లించడం వంటి హామీల విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అబద్ధపు హామీలతో యువతను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

ఈ నిరసన ర్యాలీలో భారతీయ జనతా యువమోర్చా సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొర్రా ప్రవీణ్ యాదవ్,



రాష్ట్ర యువమోర్చా కోశాధికారి నరేన్ దేశ్‌పాండే పాల్గొన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, మాణిక్ రావు, పట్టణ అధ్యక్షులు వాసు, విజయ్, ధార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు యాదగిరి, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి మల్లేశం, బీజేపీ జిల్లా కార్యదర్శులు మందుల నాగరాజు గౌడ్, రవి శంకర్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చంటి ప్రభు, మహిళా మోర్చా అధ్యక్షురాలు మీనా గౌడ్‌తో పాటు జిల్లా, యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉత్తేజం...

• మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు



**నిజాంపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):** క్రీడలతో, మానసిక ఉత్తేజం, శారీరక దృఢత్వం పెరుగుతుందని, చెడు వ్యసనాలను వదిలి యువత క్రీడలపై మొగ్గు చూపాలని, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు అన్నారు. నిజాంపేట మండలం నగరం తండా గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలపై ముగ్గు చూపలని, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న స్థానిక నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అంతంపల్లి సుశీల సురేష్, మైనార్టీ మండల అధ్యక్షులు సులేమాన్ తదితరులు ఉన్నారు.

# పీఆర్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గొల్ల మహేష్‌కు సన్మానం



**రేగోడు, అక్టోబర్17 (జనంసాక్షి):** పీఆర్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బయో సైన్స్ ఉపాధ్యాయుడు గొల్ల మహేష్‌ను శనివారం రేగోడ్ రైతువేదికలో రేగోడు గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు రాచోటి సుభాష్ సన్మానించారు. ఈ సందర్భంగా రాచోటి సుభాష్ మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఉపాధ్యాయ సంఘంలో రాష్ట్ర స్థాయి బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. గొల్ల మహేష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. పలువురు ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొని గొల్ల మహేష్‌కు అభినందనలు తెలిపారు.

# అమరేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్





**కోహెడ, అక్టోబర్ 16 (జనంసాక్షి):** మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తడిసిన అమరేందర్ రెడ్డి ఇటీవల మృతి చెందగా ఆయన నివాసానికి తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచ్చేసి అమరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు శెట్టి సుధాకర్, సర్పంచ్ బానోతు లింగం నాయక్, ఏ ఎం సీ చైర్ పర్సన్ బోయిని నిర్మల - జయరాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు, ఇతర నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామాలయ ధ్వజస్థంభానికి రూ.50 వేల విరాళం



**శివ్వంపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):** శివ్వంపేట రామాలయంలో నూతన ధ్వజస్థంభం ఏర్పాటుకు మాజీ జడ్పీటీసీ పబ్బా మహేశ గుప్తా రూ. 50 వేల విరాళం అందజేశారు. శనివారం ఆలయ పూజారి రాజశేఖర్ శర్మకు నగదు అందించారు. ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన రోజున భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ మల్లేష్, వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు, పీఎంజీ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## సామూహిక కుంకుమార్చనలు..హారతులు...



**పెద్ద శంకరంపేట్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో గడికోటలో అమ్మవారి మంటపంలో శనివారం మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. శ్రీ మహాలక్ష్మి అవతారంలో అమ్మవారి భక్తులకు ప్రత్యేక దర్శనం ఇవ్వడంతో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో మహిళలు సామూహికంగా కుంకుమార్చనలు సామూహికంగా హారతులు ఇచ్చారు. భక్తులందరికీ కాజిపల్లి ఆవుసుల సంతోష్ కుమార్ కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.. అధిక సంఖ్యలో మహిళలు భక్తులు అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు..

## ఔరా అనిపించిన ఆడబిడ్డలు...



**శివ్వంపేట, అక్టోబర్17(జనంసాక్షి):** మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో శ్రీ కోదండ రామాలయం వద్ద ఒకే రకం చీరలు దారించి మహిళలు, యువతులు సద్దుల బతుకమ్మ రోజున బతుకమ్మ ఆటపాటలతో సందడి చేసి గ్రామస్తులను ఆకట్టుకున్నారు.

# ఇశ్రీతాబాద్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**సదాశివపేట, అక్టోబర్ 17(జనంసాక్షి):** ఇశ్రీతాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్, ఉపసర్పంచ్ కట్టగోస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామ మహిళలు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు.

ఈ వేడుకల్లో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఉత్తర్‌పల్లిలో బతుకమ్మ సంబరాలు



**సంగారెడ్డి, అక్టోబర్ 17 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలను కొండాపూర్ మండలంలోని ఉత్తర్ పల్లి గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు.

రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను తీసుకొచ్చి, సంప్రదాయ ఆటపాటలతో సందడి చేశారు. గ్రామంలోని మహిళలు గ్రామ నడిబొడ్డున బతకమ్మ లను ఉంచి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుకుంటూ ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. చిన్నారులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

# వైభవంగా గణపతి హోమం



**శివ్వంపేట, అక్టోబర్17 (జనంసాక్షి):** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం మండపం ముందు శనివారం దుర్గామాత మాల స్వీకరించిన స్వాములు, శ్రీ దుర్గా మాత ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణపతి హోమం అమ్మవారిని అన్నపూర్ణ దేవి అవతారంలో సుందరవదనంగా ముస్తాబు చేసి అలంకరించారు.

ఈ సందర్భంగా పూజారి అశ్విత్ శర్మ పలు రకాల ప్రత్యేక పూజలు చేపట్టగా ఈ పూజా కార్యక్రమాలకు శివ్వంపేట మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా హాజరై మండపంలో కొలువైన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యెడు సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. పూజలు ముగిసిన తర్వాత పలువురు దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెంజర్ల శ్రీనివాస్ యాదవ్ లతోపాటు భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గమాతను దర్శించుకున్న ఇంచార్జ్ రాజిరెడ్డి



**శివ్వంపేట, అక్టోబర్17(జనంసాక్షి):** శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను శనివారం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి దర్శించుకుని మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం లో అన్నదాత గడ్డం కార్తీక్ రెడ్డి, స్థానిక సొసైటీ చెర్మన్ వెంకట్రాంరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చెర్మన్ మాధవరెడ్డి, సర్పంచ్ కుమారి హైమావతి, ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కాముని శ్రీనివాస్, ఎన్.సురేందర్, వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నాచారం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్, ఫార్మా ల్యాండ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలి

- న్యాయవాది అలిగే జీవన్..



**నారాయణఖేడ్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఉన్న అక్రమ వెంచర్, ఫార్మ్ ల్యాండ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాది అలిగే జీవన్ నిరాహారదీక్షకు సిద్ధమయ్యారు. ఈ నెల 22న అంబేద్కర్ చౌక్ వద్ద నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. శనివారం అంబేద్కర్ భవనం వద్ద విలేకరులతో మాట్లాడుతూ.. ఫార్మ్ ల్యాండ్ వ్యవహారంలో చోటుచేసుకున్న ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే సంబంధిత యాజమాన్యంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరాహారదీక్ష ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయనున్నట్లు తెలిపారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తా: సర్పంచ్ శ్రీనివాసులు



**వెల్దండ, అక్టోబర్ 17(జనంసాక్షి):** మండలంలోని చెర్కూర్ గ్రామానికి చెందిన హుస్సేన్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. బాధితుడికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండల్, అలీద్దిన్, జంగయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వీపనగండ్ల, అక్టోబర్ 18 (జనంసాక్షి):** మండలంలోని పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన కల్మూరి భీమయ్య మృతితో విషాదం నెలకొంది. మృతుని కుటుంబానికి గ్రామ సర్పంచ్ బత్తుల బాలరాజు, గ్రామ నాయకులు, యువత కలిసి రూ.21 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కష్ట కాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై బీజేపీ సమరశంఖం...

- ఈ నెల 23న కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన
- బెజ్జంకి నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు



**బెజ్జంకి, అక్టోబర్ 17(జనంసాక్షి):** రైతుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు విమర్శించారు. ఈ నెల 23న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న భారీ నిరసన కార్యక్రమానికి బెజ్జంకి మండలం నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. బెజ్జంకి మండల బీజేపీ అధ్యక్షుడు రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంపత్ రావు మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, అన్నదాతలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శులు బుర్ర మల్లేశం గౌడ్,సంగా రవి,జిల్లా నాయకుడు బోయినిపల్లి అనిల్ రావు, మండల ఉపాధ్యక్షుడు గైని రాజు, కార్యదర్శులు బీరం చంద్రా రెడ్డి, జెల్లా అనిల్, దళిత మోర్చా అధ్యక్షుడు బెజ్జంకి రాజమల్లు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నూనె అంజయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండిపెల్లి సునీత గౌడ్, కోశాధికారి వద్దూరి సాయిలు పాల్గొన్నారు.

## లలితా త్రిపుర సుందరీదేవిగా దుర్గమ్మ



**పాపన్నపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్య క్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. వనదుర్గా క్షేత్రంలో, గోకుల్ షెడ్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. 7వ రోజు శనివారం సప్తమి సందర్భంగా నారింజ రంగు వస్త్రాలంకరణ, చెరకుగడ,వివిధ రకాల పుష్పాల అలంకరణలో వనదుర్గమ్మ శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు మాతకు విశేష పూజలు చేపట్టారు .

## పిఆర్‌టియు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్‌గా రచ్చ జగదీశ్వర్



**కోహెడ, అక్టోబర్ 17(జనంసాక్షి):** నల్గొండ జిల్లాలో ఇటీవల జరిగిన పి ఆర్ టి యు ఆరవ రాష్ట్రస్థాయి కౌన్సిల్ సమావేశాలలో మండలములోని శనిగరం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న రచ్చ జగదీశ్వర్ తెలంగాణ పంచాయతీ రాజ్ టీచర్స్ యూనియన్‌కు అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ నన్ను రాష్ట్రస్థాయి అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నుకున్నందులకు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డికి, సిద్దిపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ఇంద్రసేనారెడ్డి, శశిధర్‌శర్మలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఉపాధ్యాయుల సమస్యల సాధన గురించి నిరంతరం కృషి చేస్తానని, ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

## దుర్గమ్మ నవరాత్రుల సందర్భంగా ఘనంగా బోనాలు

- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు



**కొల్చారం, అక్టోబర్ 17(జనంసాక్షి):** మెదక్ జిల్లా కొల్చల్ మండల కేంద్రంలో వీరభద్ర ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న దుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలను తలపై ఎత్తుకొని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అమ్మవారి నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. గ్రామ ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామం ఉప సర్పంచ్ కోరంపల్లి రాణి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## టేక్మాల్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**టేక్మాల్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** టేక్మాల్ మండలంలో అర్హులైన రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న నూతన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత సౌకర్యం కలగనుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ కార్డులపై లబ్ధిదారుల వివరాలతో పాటు క్యూఆర్ కోడ్‌ను పొందుపరిచారు. వీటి ద్వారా రేషన్ పంపిణీలో పారదర్శకత పెరగనుంది. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ నాయకత్వంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుతాయని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తులసిరామ్, డిటి నరసింహులు, సర్పంచ్ సుధాకర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి నిమ్మ రమేష్, కిషోర్, అశోక్ రెడ్డి, మజర్, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్, బీరంగూడ పరిధిలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు







**అమీన్పూర్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. బీరంగూడ పై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ ఉత్సవాల్లో భాగంగా అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, భాజపా బీరంగూడ డివిజన్ అధ్యక్షుడు ఈర్ల రాజు శనివారం పలు కాలనీల్లో కొలువుదీరిన దుర్గామాత మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చారిత్రక శిలలను పరిశీలించిన జయధీర్ తిరుమల రావు



**చేర్యాల, అక్టోబర్ 17(జనంసాక్షి):** మండలంలోని చుంచనకోట గ్రామంలో ఉన్న ఏనె శిలలు, సంగీత శిలలను ప్రఖ్యాత ఆదివాసీ చరిత్రకారుడు జయధీర్ తిరుమల రావు శనివారం పరిశీలించారు. 50 ఏళ్లుగా ఆదివాసీ సంస్కృతి, చరిత్రపై పరిశోధనలు చేస్తున్న ఆయన 2,300 గ్రామాలు సందర్శించి, 4,500 అరుదైన వస్తువులను సేకరించారు. గుంజాల గోండీ లిపిని వెలుగులోకి తెచ్చి, 500 మందికి బోధించడంలో కీలక పాత్ర పోషించారు. శిలల చారిత్రక ప్రాధాన్యతను గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గొర్రె శ్రీనివాస్, కార్యదర్శి రాంబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఖేడ్ అభివృద్ధి పనులకు రూ.45 కోట్లా నిధుల మంజూరు...

**• ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డిగ్రీ కళాశాల వెనుక రూ.5 కోట్లతో ఇండోర్, ఔట్‌డోర్ స్టేడియం నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యాయని, తదుపరి విడతలో మరో రూ.5 కోట్లు కేటాయించేందుకు కృషిచేస్తామని చెప్పారు. బోరంచలో రూ.2 కోట్లు, బోటింగ్‌కు రూ.2 కోట్లు మంజూరయ్యాయని,కమలాపూర్ చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.5 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. బంజారా భవన్‌కు రూ.2 కోట్లు, ఎస్టీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు రూ.1.5కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఆర్డీవో, తహసీల్దార్,క్యాంప్ కార్యాలయాల సముదాయానికి రూ.12.5 కోట్లు మంజూరై టెండర్ దశలో ఉందన్నారు. మహిళల ఉపాధి కోసం సెట్విన్ కేంద్రం,నిజాంపేటలో రూ.10 కోట్లతో ఆధునిక పాఠశాల,మనూరు



మండలంలో విద్యాసంస్థ ఏర్పాటు,అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ వంటి అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## చేర్యాలలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన కౌన్సిలర్



**చేర్యాల, అక్టోబర్ 17 (జనంసాక్షి):** మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ఖాజా ఆధ్వర్యంలో శనివారం గుంతల మయంగా మారిన రోడ్డుపై మట్టి పోసి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అంగడి బజార్ అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో గత కొన్ని నెలలుగా రోడ్డు గుంతల మయంగా అధ్వానంగా ఉన్నటువంటి ప్రధాన రహదారిని తాత్కాలికంగా మట్టి పోసి మరమ్మత్తులు చేయిస్తున్నామని తెలిపారు. వార్డుల్లో పరిసరాలు శుభ్రంగా ఉండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. వార్డులో ప్రధాన చౌరస్తాలలో మెర్క్యూరీ లైట్ ఏర్పాటు చేశారు.

# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

**• కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం**



**చేర్యాల, అక్టోబర్ 17 (జనంసాక్షి):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటు నమోదు చేసుకోవాలని కోరుతూ శనివారం ఆకునూరు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. జనగామ నియోజకవర్గ ఇంచార్జ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు చేర్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంజ మల్లేశం సూచన మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకునూరు గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నానిబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రణం శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పెద్ద ముత్తుని పోశయ్య, యూత్ అధ్యక్షులు ఉడుత బాలరాజు, సోషల్ మీడియా అధ్యక్షుడు అనుముల రాజశేఖర్, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు సూర అనిత సంపత్, సీనియర్ నాయకులు తోళ్ళ వేణు, తాటికొండ సుభాష్, నీలా నరేష్ ,కడారి నరేష్, ఉల్లెంగల రాజశేఖర్, రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

**• ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కన్వీనర్ చిరంజీవి**




**నారాయణఖేడ్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** మున్సిపల్ కార్మికుల వేతనాలను పెంచాలని, ఇప్పటికే అందుతున్న జీతాలను తగ్గించడం సరైన పద్ధతి కాదని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల వేతనాలకు సంబంధించిన జీవో నంబర్ 1181ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికులు పట్టణాల పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్నారని, అలాంటి కార్మికుల జీతాలను తగ్గించడం వల్ల వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని చిరంజీవి పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, వారి వేతనాలను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల వేతనాలను పెంచి, జీవో నంబర్ 1181ను రద్దు చేయకపోతే కార్మికుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చిరంజీవి హెచ్చరించారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు లక్ష్మణ్, సోయల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల పెంపునకు రీచార్జ్ నిర్మాణాలు



**కొల్చారం, అక్టోబర్ 17 (జనంసాక్షి):** ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడకుండా భూగర్భ జలాలను పెంపొందించేందుకు రీచార్జ్ నిర్మాణాలు చేపడుతున్నట్లు కొంగోడు గ్రామ సర్పంచ్ స్వామి తెలిపారు. శనివారం మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని కొంగోడు గ్రామపంచాయతీ పరిధిలో వి.బి.జి. రామ్ జీ (జలసిరి) పథకంలో భాగంగా భూగర్భ జలాల మట్టాన్ని పెంచేందుకు పలు పనులు చేపట్టారు. ఇందులో భాగంగా నీటి మట్టం తగ్గిన బోరుబావుల్లో తిరిగి నీటి లభ్యత పెరిగేలా బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలతో పాటు కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణ పనులు చేపడుతున్నారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంచవచ్చని, భవిష్యత్తులో నీటి కొరతను తగ్గించేందుకు ఈ నిర్మాణాలు ఎంతగానో దోహదపడతాయని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామంలో నీటి వనరుల సంరక్షణ, వర్షపు నీటి సద్వినియోగం లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నాయిని సత్యనారాయణ, మల్టీపర్పస్ వర్కర్లు లింగం మల్లేశం, దుబ్బగళ్ల శ్రీను, దుబ్బగళ్ల భూమయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ

## ట్రాక్టర్ బోల్తా తృటిలో తప్పిన ప్రమాదం

**చేర్యాల, అక్టోబర్ 17(జనంసాక్షి):** చేర్యాల మండలంలోని కమలాయపల్లి గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గందమాల అంజయ్య శనివారం బతుకమ్మ వేడుకల సందర్భంగా రోడ్డు చదును చేస్తున్నా సమయంలో అదుపుతప్పి కాలువలో పల్టీ కొట్టింది. ఈ సంఘటనలో డ్రైవర్ అంజయ్య ట్రాక్టర్ పైనుండి కింద పడటంతో గాయాలు కావడంతో వెంటనే సర్పంచ్ సిద్దిపేట్లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెళ్లినట్టు సమాచారం. ఈ సంఘటనకు ప్రధాన కారణం డ్రైవర్ అంజయ్య డ్రైవింగ్‌లో అంతగా అనుభవం లేనట్టు, ఈ విషయం బయటకు వస్తే ఇబ్బంది అవుతుందని సర్పంచ్ సమాచారాన్ని బయటకు రానివ్వడం లేదు అని స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటికైనా అనుభవజ్ఞులైె వారిని పనిలో పెట్టుకోవాలని, ఒకవేళ జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

## పండుగ సాయన్న

## జయంతి వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



**చేర్యాల, అక్టోబర్ 17 (జనంసాక్షి):** తెలంగాణ ప్రజా వీరుడు, బహుజనుల బాంధవుడు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి సందర్భంగా ఈనెల 22న హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్లు, కరపత్రాలను చేర్యాల పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం పాత బస్టాండ్ వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా కార్యదర్శి యాట యాదగిరి, మండల అధ్యక్షుడు ఉల్లంపల్లి కరుణాకర్, పట్టణ అధ్యక్షుడు చింతల రవి, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు చెక్క మల్లయ్య, మాజీ చైర్మన్ యాట నాగయ్య, సదర్ పెద్దమనిషి పాక కనకయ్య, సొసైటీ కార్యదర్శి పాక కృష్ణ, టౌన్ వైస్ ప్రెసిడెంట్ పుల్లన్నగారి రాజు, టౌన్ క్యాషియర్ కాటమైన సత్తయ్య, సభ్యులు చింతల మల్లేశం, పొన్నం పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలేపల్లి లెదర్ పార్కును వెంటనే ప్రారంభించాలి



**జడ్చర్ల, అక్టోబర్ 17 (జనంసాక్షి):** పోలేపల్లి లెదర్ పార్కును ప్రారంభించి దళిత, పేద యువతకు ఉపాధి కల్పించాలని, కేటాయించిన 25 ఎకరాల భూమిని కాపాడాలని కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం అడిషనల్ ఎంఆర్‌వో అజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. 2003లో భవనం నిర్మించి 200 మందికి పైగా యువతకు శిక్షణ ఇచ్చినా పార్కు ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వహణ లేక భవనం శిథిలావస్థకు చేరుతోందన్నారు.

ఎమ్మెల్యే జోక్యం చేసుకుని మరమ్మతులు చేపట్టి పార్కును ప్రారంభించాలని, లేకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ

# కార్మికులకు బట్టల పంపిణీ



**అల్లాదుర్గం, అక్టోబర్ 17 (జనంసాక్షి):** విజయదశమి పండగ సందర్భంగా మండలంలోని బహిరన్ దిబ్బలో గ్రామపంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన బోయిని జనార్ధన్ సిద్దిపేట జిల్లా కొమురవెల్లి ఏ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు.

అహర్నిశలు బహిరన్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి పాటుపడుతున్న గ్రామ పంచాయితీ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా ఆయన స్వంత నిధులతో శనివారం నూతన వస్త్రాలను అందజేసి వారికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వీరప్ప, నాయకులు ప్రభు, మల్లయ్య, యం.బస్వరాజ్, జీ.బస్వారాజ్, రాంపూర్ పంచాయతీ కార్యదర్శి పరమేశ్వర్,రవి కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దీపారాధనతో ఆధ్యాత్మిక శోభ

**ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలని దుర్గామాతకు ప్రార్థన**



**బెజ్జంకి, అక్టోబర్ 17(జనంసాక్షి):** మండల కేంద్రంలోని శివసాయి మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం ప్రత్యేక పూజల అనంతరం మహిళలు దీపారాధన నిర్వహించారు. దీపాల వెలుగులతో ఉత్సవ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా మహిళా భక్తులు మాట్లాడుతూ దీపారాధన ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు నిండి, సుఖసంతోషాలు కలగాలని దుర్గామాతను ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని,ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, శివసాయి మిత్రమండలి నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దు...

## గాగిల్లాపూర్‌లో డిప్యూటీ కమిషనర్ శైలజ రెడ్డి ఆకస్మిక తనిఖీ

**బెజ్జంకి, అక్టోబర్ 17(జనంసాక్షి):** మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో శనివారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శైలజారెడ్డి ఆకస్మికంగా పర్యటించారు. సర్పంచ్ ఎర్రల జానకిరాజు పూలబొకే అందించి, శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అన్నిశాఖల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్యం, ఇందిరమ్మ ఇళ్లు, వీబీజీ రామ్‌జీ పనులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులను, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం లేకుండా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు వీబీజీ రామ్‌జీ పనుల ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడారు.గ్రామ రైతులతోనూ సమావేశమై, రానున్న కాలంలో ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు,వర్షాభావ పరిస్థితులు



ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగు నీటి పొదుపు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ పర్యటనలో ఏపీడీ, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏపీవో,ఏఈ తిరుపతిరెడ్డి, టీఏతో పాటు గ్రామ ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మ,పంచాయతీ కార్యదర్శి పాము రాజేంద్రప్రసాద్, వార్డు సభ్యులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సబ్ కలెక్టర్ ఉమాహారతి

**నారాయణఖేడ్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** నారాయణఖేడ్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారి మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో భాగస్వాములై పండుగ సందడిని మరింత పెంచారు. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు బతుకమ్మ చుట్టూ చేరి పండుగ ఉత్సాహాన్ని చాటుకున్నారు.



తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఐకమత్యంతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం విశేషం. ఈ వేడుకలతో సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.

# కొల్చారం పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛత కార్యక్రమం...

## పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలి: ఎస్సై మహమ్మద్ మొహీనుద్దీన్

**కొల్చారం, అక్టోబర్ 17 (జనంసాక్షి):** మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మహమ్మద్ మొహీనుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు.

**ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..** పోలీస్ స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని సాధించగలమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ



తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాలని కొల్చారం ఎస్సై పిలుపునిచ్చారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- బీఆర్ఎస్ గద్వాల ఇన్‌చార్జ్ బాసు హనుమంతు డిమాండ్

**గద్వాల, అక్టోబర్ 17(జనంసాక్షి):** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని బీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాసు హనుమంతు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గద్వాల పట్టణంలో నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన హాజరై, పార్టీ తరపున పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా బాసు హనుమంతు మాట్లాడుతూ.. రాత్రింబవళ్లు ప్రజలకు సేవలందిస్తున్న ఉద్యోగుల వేతనాలు తగ్గించడం, విధుల్లోంచి తొలగించడం వంటి చర్యలు సరికాదని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం



లో కేసీఆర్ గారు ఉద్యోగుల సంక్షేమాన్ని కాంక్షించి పీఆర్సీ అమలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగులను రోడ్డున పడేసేలా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు.నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలని, ఎన్హెచ్ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు.

# బిజెపిలో చేరిన బొమ్మరాజు పల్లి సర్పంచ్

- బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం
- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

**ఉర్కొండ, అక్టోబర్ 17 (జనంసాక్షి);** బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. శనివారం రోజు మహబూబ్ నగర్ జిల్లా బీజేపీ కార్యాలయంలో బీజేపీ నేత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఊర్కొండ మండలం బొమ్మరసిపల్లి సర్పంచ్ తిరుపతమ్మ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు సుమారు 200 మంది యువత, మహిళలు ఎంపీ డీకే అరుణ సమక్షంలో బీజేపీలో చేరారు.

**ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ...** కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీజేపీలో చేరడం సంతోషకరమని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీనేనని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల కూపంలోకి నెట్టాయని విమర్శించారు. కేంద్ర పథకాలతోనే గ్రామాల అభివృద్ధి





జరుగుతుందని తెలిపారు. బొమ్మరసిపల్లి అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

**సర్పంచ్ తిరుపతమ్మ మాట్లాడుతూ...** తమ గ్రామానికి బస్సు సౌకర్యం లేదని, డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలు ఉన్నాయని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నేత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, మండల అధ్యక్షుడు కె. రాజేందర్ గౌడ్, రాంరెడ్డిపల్లి సర్పంచ్‌అలివేలు ఆంజనేయులు, నాయకులు పరశురామ్, డిప్యూటీ సర్పంచ్ తిరుపతి, సీనియర్ నాయకులు విజయ్ రాఘవేందర్, కార్పొరేటర్లు కిరణ్ కుమార్ రెడ్డి, జ్యోతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్ కేసుల పరిష్కారం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు

**నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 17(జనంసాక్షి):** రాజీమార్గం ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు లోక్ అదాలత్ ఎంతో సమర్థవం తమైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నా రు. నారాయణపేట జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కోఆర్డినేషన్ మరియు పోలీస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 12న నిర్వహించనున్న నాలుగోవ జాతీయ లోక్ అదాలత్ను విజయవంతం చేసేందుకు అన్ని విభాగాల జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కక్షిదారులు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.సెప్టెంబర్ 12న నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్లో రాజీమార్గం ద్వారా మొత్తం 5,552 కేసులను పరిష్కరించి,నారాయణపేట జిల్లా రాష్ట్రవ్యాప్తంగా 23వ ర్యాంకు సాధించింద ని తెలిపారు. ఈ విజయానికి కృషిచేసిన న్యాయమూర్తులు, పోలీసు అధికారులు, సంబంధిత సిబ్బందిని అభినందించారు. డిసెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో



క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ కేసులు, నెగోషియ బుల్ ఇన్స్టుమెంట్స్ (ఎన్ఐ) యాక్ట్ కేసులు, ఎగ్జిక్యూషన్ పిటిషన్స్ (ఈపీ) కేసులు, సైబర్ నేరాల కేసులు, నాన్-బెయి లబుల్ వారెంట్ ఖైదీలకు సంబంధించిన కేసుల పరిష్కారానికి (ఎన్డీడబ్ల్యూ) కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కార ప్రక్రియను యథావిధిగా కొనసాగించాలని తెలిపారు.ఈ సమావేశంలో కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ ప్రియాంక, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ డాక్టర్ . వినీత్ కుమార్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కం సీనియర్ సివిల్ న్యాయమూర్తి వింధ్యానాయక్, అధికారులు పాల్గొన్నారు.

# మంగంపల్లిలో దళితులకు ఆలయ ప్రవేశం నిరాకరించడం అమానుషం

**వనపర్తి, అక్టోబర్ 17 (జనంసాక్షి):** పెద్దమందడి మండలం మంగంపల్లిలో దళితులకు ఆలయ ప్రవేశం కల్పించకపోవడాన్ని బీఆర్ఎస్ నాయకుడు షేక్ జహంగీర్ ఖండించారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామంలో గత 50 ఏళ్లుగా దళితులకు ఆలయ ప్రవేశం లేదని, ఆలయ పునర్నిర్మాణ పూజల్లో తమకు భాగస్వామ్యం కల్పించాలని 21 మంది దళితులు సర్పంచ్ అభ్యర్థి సుధీర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారని తెలిపారు.



అయినప్పటికీ వారికి పూజల్లో అవకాశం కల్పించకపోవడం అవమానకరమని పేర్కొన్నారు. వివాదం తలెత్తిన తర్వాత ఎమ్మెల్యే స్పందించడం సమంజసం కాదన్నారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే తన వైఖరిని స్పష్టం చేయాలని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. సమాజంలో కుల వివక్షకు తావులేకుండా అన్ని వర్గాలకు సమాన హక్కులు, గౌరవం కల్పించాలని షేక్ జహంగీర్ అన్నారు.

# క్రీడలతో శరీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు సర్పంచ్ శారద చెన్నయ్య

**వెల్దండ, అక్టోబర్ 17 (జనంసాక్షి):** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని సర్పంచ్ శాంపురి శారద చెన్నయ్య అన్నారు వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ అక్టోబర్ 17 నుండి 20 వరకు నిర్వహిస్తున్నారు క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో పరిచయం చేసుకొని టాస్ వేశారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ సరదాగా బ్యాటింగ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ శాంపురి శారద చెన్నయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి గ్రామానికి మండలానికి, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి, మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని చెప్పారు. ఈ పోటీలలో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు.



క్రీడాకారులకు ప్రభుత్వం విద్య, ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

ఈ క్రికెట్ పోటీల్లో ప్రథమ బహుమతి రూ.11, 111ను ఉప సర్పంచ్ అన్నమ్మ రాములు ద్వితీయ బహుమతి రూ.5,555 ఐదో వ వార్డు నెంబర్ సభ్యులు శాంపురి సంధ్య జంగయ్య అందిస్తున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు, సీనియర్ నాయకులు వెంకటయ్య, మల్లయ్య ఆర్గనైజర్స్ అరుణ్, శివ, గణేష్, సైదులు, అశోక్, ఆంజనేయులు మరియు క్రీడాకారులు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల

# లక్ష్యాన్ని సాధించాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ బ్యూరో, అక్టోబర్ 17 (జనంసాక్షి):** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాన్నీ సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో నుంచి గృహనిర్మాణ శాఖా అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యా న్ని సాధించాలని, ఇప్పటివరకు మొదలు పెట్టని మొదటి విడత, రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు మొదలుపెట్టని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రేరణ కల్పించా లన్నారు. ఈ గూగుల్ మీట్‌లో పిడి హౌసింగ్ మాణిక్యం,హౌసింగ్ ఏఈ పాల్గొన్నారు.

## నంగునూరులో ప్రశాంత

# వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

• రాజగోపాల్పేట ఎస్ఐ వివేక్



**నంగునూరు, అక్టోబర్ 17 (జనంసాక్షి):** సద్దుల బతుకమ్మ, దసరా పండుగలు మరియు దుర్గామాత ఉత్సవాలను మండల ప్రజలందరూ ఎలాంటి గొడవలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రాజగోపాల్ పేట ఎస్ఐ వివేక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.వేడుకల్లో మహిళలకు సముచిత గౌరవం ఇవ్వాలని, జనసమర్ద ప్రాంతాలలో చిన్నారుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. పండుగ సంబరాల్లో డీజే సౌండ్ల హోరుతో ఇతరులకు, ముఖ్యంగా వృద్ధులకు మరియు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. చెరువుల వద్ద నిమజ్జన కార్యక్రమాల్లో యువకులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ?ఒకవేళ వేడుకల సమయంలో ఏవైనా ఇబ్బందులు లేదా అత్యవసర పరిస్థితులు తలెత్తితే ప్రజలు తక్షణమే 'డయల్ 112' కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నంగునూరు మండల ప్రజలందరికీ ఆయన సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య...



**హత్నూర, అక్టోబర్ 17 (జనంసాక్షి):** చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన హత్నూర మండలం సిరిపుర గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.విశ్వసనీయ సమాచారం మేరకు గ్రామానికి చెందిన చిలివ్ చెడ్ శ్రీకాంత్ (31) గ్రామ సమీపంలో తనకున్న రెండున్నర ఎకరాల్లో వ్యవసాయం చేసుకుంటూ అక్కడే ఖాళీ స్థలంలో రేకుల షెడ్డు నిర్మించుకొని భార్యా పిల్లలతో నివసిస్తున్నారు.వ్యక్తిగత కారణాలవల్ల జీవితంపై విరక్తి చెంది తన వ్యవసాయ పొలంలో చింత చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య రేణుక, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

## రోడ్డు విస్తరణ

# పనులు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

• ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా పనులు
• వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు



**ఆత్మకూర్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజలు, వాహనదారుల ఇబ్బందులను తగ్గించేందుకు రోడ్డు విస్తరణ చేపడుతున్నామని తెలిపారు. మంత్రి సహకారంతో పట్టణంలో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని, నాణ్యతతో పనులు చేపట్టి త్వరగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తిరుపతి, కో-ఆప్షన్ సభ్యుడు జహంగీర్, కాంగ్రెస్ నాయకులు సద్దల వెంకటరాములు, అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడద నివారణకు చర్యలు

• సర్పంచ్ అన్నాడి శ్రీజ-జీవన్ రెడ్డి



**కోహెడ, అక్టోబర్ 17(జనంసాక్షి):** మండలంలోని విజపల్లి గ్రామంలో గత కొన్ని కాలంగా కోతుల బెడదతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. సమస్యను గుర్తించిన సర్పంచ్ అన్నాడి శ్రీజ-జీవన్ రెడ్డి ప్రజలకు ఇబ్బందులు తగ్గించేందుకు తగిన చర్యలు చేపట్టారు. కోతుల బెడద ను నివారించే ప్రయత్నంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందికి గొరిల్లా వేషం లాంటి దుస్తులతో వేషధారణ వేయించి, గ్రామంలో కోతులను తరిమివేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ చర్యల ద్వారా గ్రామ ప్రజలకు కోతుల బెడద నుంచి ఉపశమనం కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీజ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బుసారెడ్డిపల్లిలో

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**మహిళలతో కలిసి వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ సప్న**



**మునిపల్లి, అక్టోబర్ 17(జనంసాక్షి):** మునిపల్లి మండలం బుసారెడ్డిపల్లి గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ సప్న మహిళలతో కలిసి వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా సప్న గ్రామ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, గ్రామస్తులు ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్

# వర్కర్లకు సర్పంచ్ దసరా కానుక



**నారాయణఖేడ్, అక్టోబర్ 17(జనంసాక్షి):** దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని నారాయణఖేడ్ మండలం పిప్రి గ్రామ పంచాయతీలో ఘనంగా దసరా కానుకల దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దసరా పండుగ సందర్భంగా శనివారం పిప్రిగ్రామ మల్టీ పర్పస్ వర్కర్లకు దుస్తులను పంపిణీ చేసిన సర్పంచ్ మాలి పటేల్ మారుతి. అంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లు గ్రామ పరిశుభ్రత కోసం, పారిశుద్ధ్య పనులలో రేయింబవళ్లు కష్టపడుతున్నారని, వారి సేవలు ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా సర్పంచ్ కొనియాడారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడంలో వారి పాత్ర ఎంతో కీలకమని, వారి కృషిని గుర్తించి, గౌరవించుకోవడం తమ బాధ్యత అని అన్నారు. దసరా పండుగ వేళ వారికి దుస్తులు కానుకగా అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమానికి, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.



# నీటిని ఒడిసిపట్టి వినియోగించాలి...

**పాపన్నపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):** వర్షపు నీటిని ఒడిసి పట్టి పంటలకు అవసరమైన తరుణంలో ఆ నీటిని వినియోగించాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ సూచించారు. శనివారం కొత్తపల్లి గ్రామంలో వీబీ జీరామ్ జీ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. పంట కుంటల నిర్మాణం, జలసిరి పనులను వేగవంతం చేయాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో పంట కుంటలను ఎంపిక చేసి వాటి నిర్మాణ పనులను క్రమం తప్పకుండా క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించాలన్నారు. భూగర్భ జల మట్టాల పెంపు, నీటి సంరక్షణకు తగు చర్యలు పాటించాలన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ శ్రీనివాస రావు, ఎంపీడీవో విష్ణువర్ధన్, తహసీల్దార్ సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే...

• గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



**తూప్రాన్, అక్టోబర్ 17(జనంసాక్షి):** అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నరసారెడ్డి అన్నారు. శనివారం తూప్రాన్ లోని మహంకాళి దేవాలయ ఆవరణలో నవదుర్గ నవరాత్రోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు రాజరాజేశ్వరి మాతకు ప్రత్యేక పూజలు కుంభహారతి నక్షత్ర హారతి నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రాముని గారి స్వప్న నాగరాజు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ రెడ్డి వైస్ చైర్మన్ మామిండ్ల కృష్ణ ముదిరాజ్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సంతోష్ రెడ్డి, పల్లెర్ల రవీందర్ గుప్తా, నాగేష్ ముదిరాజ్, జింక మల్లేష్, ఆంజనేయులు గౌడ్, పురం రవి, సబ్బని వెంకటేష్ , బాయికాడి వెంకటేష్, మాజీ కౌన్సిలర్ మామిడి వెంకటేష్ తాటి విఠల్, నిర్వాహకులు కోటేశ్వరరావు, మహేష్ గౌడ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక

## సమావేశానికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



**ఆత్మకూర్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం, టీజీ టాడీ టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సూచనల మేరకు అమరచింత మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి బయలుదేరారు. మహబూబ్ నగర్ లోని బృందావన్ గార్డెన్స్ లో నిర్వహించనున్న ఈ సన్నాహక సమావేశంలో రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన నున్నారు.రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విజయానికి అనుస రించాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు నాయ కులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు రవికాంత్,అరుణ్ కుమార్ ,జింక రవికుమార్ యాదవ్ ,మహేందర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు తౌఫిక్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కమలాకర్ గౌడ్, శ్యామ్, చిన్న కదుమూరు గ్రామ అధ్యక్షుడు జగన్ రెడ్డి, మహేష్,లక్ష్మీకాంతరెడ్డి, పాల్గొన్నారు,

## కేపీఎల్-5 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**ఆత్మకూర్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** ఆత్మకూర్ పట్టణంలో శనివారం ఖానాపురం ప్రీమియర్ లీగ్ (కేపీఎల్--5) క్రికెట్ టోర్నమెంట్‌ను మున్సిపల్ చైర్మన్ జి. నాగమణి రాజేష్, వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాస్, డీసీసీ జిల్లా కార్యదర్శి తులసిరాజు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో యువతకు శారీరక, మానసిక వికాసంతో పాటు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి పెరుగుతాయన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీసేందుకు టోర్నమెంట్లు దోహదపడతాయని తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో క్రీడాకారులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలో బొల్లంపల్లి సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్



**వెల్దండ, అక్టోబర్ 17 (జనంసాక్షి):** వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్‌పేట ఆంజనేయస్వామి దేవాలయంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అలంపల్లి కృష్ణ, కార్యదర్శి పాలాది సంతోష్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ భక్తులను శాలువాలతో సన్మానించి అమ్మవారి చిత్రపటాలను అందజేశారు. బొల్లంపల్లి సర్పంచ్ ప్రసాద్ గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వాస తిరుపతయ్య, ఉప్పు ఆంజనేయులు, వజ్ర లింగం, బాదం పాండు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గామాత



**వెల్దండ, అక్టోబర్ 17 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయ స్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అల్లంపల్లి కృష్ణ, సత్యనారాయణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించి అమ్మవారి జ్ఞాపికలు అందజేశారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు వాస తిరుపతయ్య, ఉప్పు ఆంజనేయులు, వజ్ర లింగం, బాదం పాండు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలం..

### విద్యకు ఎంబీబీఎస్ సీటు



**ఉప్పునుంతల, అక్టోబర్ 18 (జనంసాక్షి):** ఉప్పునుంతలకు చెందిన జంపుల విద్య కొడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. తండ్రి గణేష్ కటింగ్ షాపు నిర్వహిస్తుండగా, తల్లి చైతన్య కుట్టుమిషన్‌తో కుటుంబాన్ని పోషిస్తున్నారు. వారి కష్టాన్ని గుర్తించిన విద్య పట్టుదలతో చదివి నీట్‌లో 394 మార్కులు సాధించి వైద్య విద్యలో ప్రవేశించింది. పేద కుటుంబం నుంచి వచ్చి ఉన్నత లక్ష్యాన్ని చేరుకున్న విద్య విజయం పలువురికి ఆదర్శంగా నిలిచింది. ఇష్టపడి చదివి తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలం ఇవ్వాలని విద్యార్థులకు ఆమె సూచించింది.

# నా ప్రాణమైన ఇస్తా కానీ.. నా ప్రాంత ప్రజల నోరు కొడితే ఊరుకోను



- కోమటిరెడ్డి నా గురువు.. కానీ ప్రజా ప్రయోజనాలే ముఖ్యం
- అన్యాయం జరిగితే గురువుతోనైనా పోరాడతా
- హక్కుల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, అక్టోబర్ 17 (జనంసాక్షి):** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల, ఉదండాపూర్ ప్రాజెక్టుల విషయంలో తన ప్రాంత ప్రజల హక్కుల పరిరక్షణే తన మొదటి ప్రాధాన్యమని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సాగునీటి ప్రాజెక్టులు, రైతుల పరిహారం, నీటి కేటాయింపులపై ఆయన మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన గురువని, ఏకలవ్యుడిలా గౌరవిస్తానని, ఆయన అడిగితే తల నరికి ఇవ్వడానికైనా సిద్ధమేనని, అయితే తన ప్రాంత రైతులకు ఒక్క చుక్క నీరు తగ్గినా, అన్యాయం జరిగినా ఆయనతోనైనా పోరాడటానికి వెనుకాడనని తేల్చిచెప్పారు. రాజకీయాల కంటే ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉదండాపూర్ పనులను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పునరావాస ప్యాకేజీ నిధులను బాధితుల ఖాతాల్లో జమ చేసిందని, భూసేకరణకు మెరుగైన పరిహారం కల్పిస్తోందని చెప్పారు. ఆటంకాలు లేకపోతే రెండేళ్లలో ఉదండాపూర్ ప్రాజెక్టును వంద శాతం పూర్తి చేస్తామన్నారు. ఉదండాపూర్ నీటి కేటాయింపుల్లో ఒక్కచుక్క తగ్గినా ఒప్పుకోనన్నారు. ఏదుల రిజర్వాయర్ నుండి డిండికి నీటిని తరలిస్తే సహించనని, ముందు పాలమూరుకే నీరివ్వాలని డిమాండ్ చేశారు. కుడి కాల్వ పనులు ప్రారంభించి బాలానగర్, రాజాపూర్, కేశంపేట, మహేశ్వరం, మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు, ఎడమ కాల్వ ద్వారా కొడంగల్, తాండూర్ ప్రాంతాలకు నీటిని అందించాలన్నారు. భూసేకరణ అవినీతిపై ఇప్పటికే చర్యలు



మొదలయ్యాయని, సిసిఎల్ఎ ఆదేశాల ప్రతులను మీడియాకు వెల్లడిస్తానని తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జడ్చర్లను పర్యాటక కేంద్రంగా మార్చేందుకు హరిత హోటల్ మంజూరైందని, త్వరలోనే భారీ డ్రోన్ షో నిర్వహిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు వంశీ చారి, మాజీ ఎంపీపీ నిత్యానందం, అశోక్ యాదవ్, మాలిక్ షాకీర్, సర్పంచ్ గిరి ప్రసాద్, చటమోని రమేష్ యాదవ్, భాస్కర్ రెడ్డి, కుమ్మరి రాజు, కరీం, రఘు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణ చర్యలు ముమ్మరం



**జడ్చర్ల, అక్టోబర్ 17 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణంలోని గౌరీ శంకర్ కాలనీ (బాదేపల్లి)లో డెంగ్యూ లక్షణాలతో బాధపడుతున్న బాలుని ఇంటిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు శనివారం సిబ్బందితో కలిసి సందర్శించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించి, మొత్తం 101 ఇళ్లలో పైరేత్రం స్ప్రే చేశారు. అంతకు ముందు, జిల్లా జనరల్ ఆస్పత్రి పిల్లల వార్డులో డెంగ్యూ లక్షణాలతో చికిత్స పొందుతున్న 11 సంవత్సరాల జడ్చర్ల బాలుడిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. శ్రీనివాసులు, జిజిహెచ్ సూపరింటెండెంట్ రంగా అజ్మీర పరిశీలించారు. ప్రస్తుతం బాలుడు కోలుకుంటున్నాడని తెలిపారు. కార్యక్రమంలో డీఎల్ఓ డాక్టర్ రాజు, జిల్లా మాస్ మీడియా అధికారి నరసింహారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ హనుమంతు, అశోక్ రాజు, సుభాష్ చంద్ర పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీలో చేర్చాలి...



**కేటీదొడ్డి, అక్టోబర్ 17 (జనంసాక్షి):** ఈ నెల 24న (శనివారం) గద్వాల్ పట్టణంలో నిర్వహించ తలపెట్టిన "వాల్మీకి ఎస్టీ సాధన సంకల్ప ర్యాలీ"ను విజయవంతం చేయాలని కోరుతూ, శనివారం కే.టి.దొడ్డి మండల కేంద్రంలో, పలు గ్రామాల్లో కరపత్రాల ఆవి ష్కరణ, విస్తృత ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కే.టి.దొడ్డి మండల కేంద్రంతో పాటు నందిన్నె, కుచినెర్ల, సోంపూరం, చింతలకుంట, మల్లాపూరం, ఇర్కిచేడు గ్రామాలలో వాల్మీకి సంఘం నాయకులు ఈశ్వర్ ఎల్లయ్య పర్యటించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను అందజేస్తూ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలనే డిమాండ్‌పై పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

**నాయకుల పిలుపు:** "మన హక్కుల సాధన కోసం జరిగే ఈ చారిత్రాత్మక సంకల్ప ర్యాలీకి వాల్మీకి కులబాంధవులంతా పెద్ద ఎత్తున తరలిరావాలి. పల్లెపల్లె నుంచి యువకులు, మహిళలు, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని" నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మండల వాల్మీకి సేవా సంఘం నాయకులు, జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం నాయకులు, ఆయా గ్రామాల ప్రముఖులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెల్టూర్‌లో కోతుల బీభత్సం.. గ్రామస్తులపై వరుస దాడులు



- మహిళకు గాయాలు.. భయాందోళనలో గ్రామ ప్రజలు
- కోతుల బెడద నుంచి విముక్తి కల్పించాలని గ్రామస్తుల విజ్ఞప్తి

ఉప్పునుంతల (జనంసాక్షి): మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. ఇళ్ల పరిసరాల్లో సంచరిస్తూ గ్రామస్తులపై దాడులకు పాల్పడుతుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కోతుల దాడులతో బయటకు వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మహిళపై కోతుల దాడి.. కాలుకు గాయం**

గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో శనివారం ఉదయం బూసిరాజ్ బాలమ్మ ఇంటి నుంచి బయటకు వెళ్లిన సమయంలో నాలుగైదు కోతులు ఒక్కసారిగా ఆమెపై దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో ఆమె కాలుకు గాయాలయ్యాయి. కోతుల దాడితో భయభ్రాంతులకు గురైన ఆమె కేకలు వేస్తూ అక్కడి నుంచి పరుగులు తీసినట్లు పేర్కొన్నారు. ఆ సమయంలో సమీపంలో ఎవరూ లేకపోవడంతో ఆమె తీవ్ర భయానికి గురైనట్లు గ్రామస్తులు తెలిపారు.

**ఇళ్లలోకి చొరబడి.. ప్రజల్లో భయాందోళనలు**

గతంలోనూ గ్రామంలో పలువురిపై కోతులు దాడి చేసిన ఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇళ్లలోకి చొరబడుతూ, బయటకు వెళ్లే సమయంలో అకస్మాత్తుగా దాడులకు పాల్పడుతుండటంతో చిన్నారులు, విద్యార్థులు, మహిళలు బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతులతో పాటు వీధికుక్కల బెడద కూడా పెరుగుతుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

**తాత్కాలిక చర్యలతో ప్రయోజనం ఏదీ?**

గ్రామ పంచాయతీ సర్పంచ్, సిబ్బంది, స్థానిక నాయకులు గతంలో కోతులను తరిమివేసేందుకు ప్రయత్నించినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. సంబంధిత అటవీ శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, కోతులను సురక్షితంగా పట్టుకుని జనావాసాలకు దూరంగా తరలించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**అధికారులు స్పందించాలని విజ్ఞప్తి...**

కోతుల దాడులతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. గ్రామంలో కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపి ప్రజలకు భద్రత కల్పించాలని వెల్టూర్ గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు...

- రంగురంగుల బతుకమ్మలతో కలెక్టరేట్‌లో సందడి..
- సంప్రదాయ ఆటపాటలతో హోరెత్తిన వేడుకలు





మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 16(జనంసాక్షి): మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో శనివారం ఎనిమిదవ రోజు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, మహిళా ఉద్యోగినుల కోలాటాలు, సంప్రదాయ గీతాలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. మహిళా ఉద్యోగినులతో పాటు పురుష ఉద్యోగులు సైతం ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు మరింత కళ తీసుకొచ్చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగినులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ సంబరాల్లో మునిగిపోయారు. పూల పండుగ ప్రత్యేకతను చాటుతూ పరస్పరం ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామీణాభివృద్ధి శాఖ (డిఆర్‌డిఓ), మెప్మా, జిల్లా పౌర సంబంధాల శాఖ, ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజినీర్ కార్యాలయాలకు చెందిన మహిళా ఉద్యోగినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో డి.ఆర్.ఓ. నిర్మలా, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఇక్రా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగినులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చదువే మన ఆస్తి - డాక్టర్ ప్రేమ్ కుమార్



గద్వాల నడిగడ్డ, ఆగస్టు 17 (జనం సాక్షి): చదువు మనల్ని శిఖరాలని ఎక్కిస్తుందని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు. ఎర్రవల్లి గ్రామ పంచాయతీకి చెందిన ఎన్.మధు నాయుడు, ఎన్. భారతిల రెండవ కుమారుడు ఎన్.రామ్ చరణ్ నాయుడు గాంధీ మెడికల్ కాలేజీలో ఎం.బి.బి.ఎస్ సాధించడం ఎర్రవల్లి గ్రామానికే గర్వకారణం అని గ్రామంలో విద్యార్థులు,ఎర్రవల్లి మండల విద్యార్థులు ఇతన్ని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి జీవితంలో అనుకున్న లక్ష్యాలను చేయించాలని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యం పెట్టుకొని దాన్ని సాధించేందుకు అడుగులు వేయాలని అంతే కాకా ఇతను బాగా చదివి డాక్టర్ అయ్యాక పేద ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సీటు పొందిన విద్యార్థి రాంచరణ్ ను ఎర్రవల్లి గ్రామం వారి గృహంలో ఘనంగా సన్మానించారు.

## కొల్లంపల్లి దర్గాలో యశోద కేర్ హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన





నారాయణపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి): సర్వమత సమ్మేళనం సందర్భంగా కొల్లంపల్లి దర్గా వద్ద యశోద కేర్ హాస్పిటల్స్, ఓల్డ్ గంజ్, నారాయణపేట ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు 2,600 మందికి పైగా భక్తులకు వైద్య సేవలు అందించారు. శిబిరంలో వైద్యుల సంప్రదింపులు, ఆరోగ్య పరీక్షలు, ఈసీజీ రక్త పరీక్షలు, ఫిజియోథెరపీ సేవలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తదుపరి చికిత్స అవసరమైన వారికి వైద్యులు తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డా. జె. నవీన్ కుమార్ రెడ్డి (ఆర్థోపెడిక్స్), డా. రవీందర్ లకావత్ (రేడియాలజీ), డా. రాజ్ కుమార్ మంచాల (జనరల్ సర్జరీ), డా. అమిత (గైనకాలజీ), డా. ప్రశాంత్ రెడ్డి (జనరల్ ఫిజీషియన్), డా.మహేష్ (ఫిజియోథెరపీ), డా. రుహి రిజ్వానా (యునాని వైద్యం) పాల్గొని సేవలందించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడమే తమ లక్ష్యమని యశోద కేర్ హాస్పిటల్స్ యాజమాన్యం తెలిపింది. శిబిరం విజయవంతానికి సహకరించిన దర్గా నిర్వాహకులు, వైద్యులు, సిబ్బంది, భక్తులకు కృతజ్ఞతలు తెలియజేసింది. భవిష్యత్తులోనూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని పేర్కొంది.

## వెల్దండలో దసరా ఉత్సవాలకు ఘన ఏర్పాట్లు



వెల్దండ, అక్టోబర్ 17 (జనంసాక్షి): మండల కేంద్రంలో దసరా ఉత్సవాల నిర్వహణపై సర్పంచ్ మట్ట యాదమ్మ, మట్ట వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన గ్రామపంచాయతీ వద్ద ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వేద పండితుల సూచనల మేరకు ఈ నెల 20న విజయదశమి, 21న ఎదురుకోళ్లు, 22న సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ ఆటపాటలు నిర్వహిస్తామని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తామని సర్పంచ్ తెలిపారు. సమావేశంలో కార్యదర్శి గిరి గౌడ్, ఉపసర్పంచ్ ఎర్ర శ్రీను, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం: రంజిత్ కుమార్



గద్వాల, అక్టోబర్ 17 (జనంసాక్షి): బూరెడ్డిపల్లి వీరేశ్ ఆత్మహత్యకు కారణమైన వారిని తక్షణమే అరెస్టు చేయాలని గద్వాల టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్షలు, పోలీసుల వేధింపుల వల్లే వీరేశ్ ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించారు. నిందితులను 24 గంటల్లో అరెస్టు చేస్తామన్న పోలీసులు హామీని నిలబెట్టుకోవాలన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగి, నిందితులకు శిక్ష పడే వరకు పార్టీ అండగా ఉండి పోరాడుతుందని స్పష్టం చేశారు.

## చింతలముని నల్లారెడ్డి స్వామి ముఖ ద్వారం ప్రారంభం



మల్దకల్, అక్టోబర్ 17(జనంసాక్షి): మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామం వద్ద శనివారం ఏర్పాటు చేసిన పాల్వాయి చింతలముని నల్లారెడ్డి స్వామి ముఖ ద్వారానికి పెద్దపల్లి సర్పంచ్ శిరీష ప్రత్యేక పూజలు చేశారు. కీ॥శే॥అనంతనారాయణ శెట్టి,కుంటి నారాయణ శెట్టి గార్ల జ్ఞాపకార్థం,నిర్మాణ దాత హోటల్ బీసన్న సహకారంతో నిర్మించిన ఈ ముఖ ద్వారాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలని, భగవంతుని కృపతో వర్షాలు సమృద్ధిగా కురవాలని, రైతులకు పంటలు బాగా పండాలని చింతలముని నల్లారెడ్డి స్వామిని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ రాముడు,ఉపసర్పంచ్ లక్ష్మీ నర్సింహులు,శివన్న, సురేంద్రయ్య,బీసన్న, సత్యన్న,తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి అలంకరణలో దుర్గామాత దర్శనం



రాజాపూర్, అక్టోబర్ 17 (జనంసాక్షి): మండలంలోని రంగారెడ్డి గూడ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం దుర్గామాత అష్టలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని హోమాలు, ప్రత్యేక పూజలు చేశారు. విజయవాడ కనకదుర్గమ్మ అలంకరణలను పోలిన అమ్మవారి అలంకరణలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

## శ్రీ సరస్వతి దేవిగా వాసవి మాత



మల్దకల్, అక్టోబర్ 17 (జనంసాక్షి): మండల కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని రోజుకో అలంకారంలో పూజలు నిర్వహిస్తూ భక్తిని చాటుకున్నారు.నవరాత్రి ఉత్సవాలలో శనివారం సరస్వతి హోమం ను చైతన్య నిర్వహించగా రవి ఆచారి, ప్రద్యుమ్నలు అమ్మవారి అలంకార సేవ కార్యక్రమాలను నిర్వహించారు.వాసవి మాతను శ్రీ సరస్వతి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇల్లూరిసంపత్ కుమార్ అండ్ సన్ కుర్తి రావల్ చెరువు,అల్లంపల్లి శేషయ్య అండ్ సన్స్,ఎల్కూరు,ఇల్లూరి జయమ్మ అండ్ సన్స్ మాచర్ల, అల్లంపల్లి వెంకటేష్ అండ్ సన్ మల్దకల్, కొత్త లక్ష్మీనారాయణ అండ్ సన్ కుర్తి రావులచెరువు,చవ్వా మురళి అండ్ సన్ ధరూర్, ఇల్లూరి కిరణ్ కుమార్ అండ్ సన్ కుర్తి రావులచెరువు,బిలకంటి ఉమేష్ చంద్ర అండ్ సన్ గద్వాల,ఇల్లూరి సత్యనారాయణ అండ్ సన్ ఎల్కూరు, నరహరి రామాంజనేయులు అండ్ సన్ మల్దకల్,నరహరి ప్రవీణ్ కుమార్ అండ్ సన్ మల్దకల్,చిగుళ్లపల్లి బుచ్చయ్య అండ్ సన్ పాల్వాయి,కట్ట కృష్ణయ్య అండ్ సన్స్ బిజ్వారం పూజా దాసులను చాలువ జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.హోమం అనంతరం మూలా నక్షత్రం సందర్భంగా ఒడిబియ్యం కార్యక్రమాన్ని మహిళలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మహిళా భక్తులు పాల్గొన్నారు.

## చదువుల తల్లికి ప్రత్యేక పూజలు



వడ్డేపల్లి, అక్టోబర్ 16 (జనం సాక్షి): శాంతినగర్‌లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు సరస్వతీ దేవిగా దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రావూరి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు పుస్తకాలు, నోటుబుక్కులు, పలకలు పంపిణీ చేసి భక్తులకు అన్నదానం చేశారు.

## ఆర్థికసాయం అందించిన జర్పుల భాస్కర్ నాయక్



రాజాపూర్, అక్టోబర్ 17(జనంసాక్షి): రాజాపూర్ మండల పరిధిలోని పలుగు గుట్ట తాండాకు చెందిన లక్ష్మీ అనారోగ్యంతో మృతి చెందారు.ఇట్టి విషయం తెలుసుకున్న స్వచ్ఛంద సేవకుడు జర్పుల భాస్కర్ నాయక్ మృతురాలు కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం 6వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సహాయాన్ని సర్పంచ్ శంకర్ బాబు,సూర్య,రేఖ్యా, మంజునాథ్, కృష్ణ కుమార్ తదితరులు అందించారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మెకు సిపిఎం మద్దతు



**నారాయణపేట, అక్టోబర్ 17(జనంసాక్షి):** ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం కొనసాగుతున్న నిరవధిక సమ్మెకు సిపిఎం నారాయణపేట జిల్లా కమిటీ శనివారం మద్దతు ప్రకటించింది. ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం అమలుచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల పోరాటానికి సిపిఎం అండగా ఉంటుందని తెలిపారు.

## పాము కాటుకు గురై పోరాడుతూ ప్రాణం వదిలిన వాబయ్య



**కృష్ణ, అక్టోబర్ 16 (జనంసాక్షి):** కృష్ణ మండలం ఆలంపల్లి గ్రామానికి చెందిన దిడ్డి వాబయ్య (50)వ, రక్తపింజర్ పాము కాటుకు గురై నెలా రోజుల పాటు పోరాడుతూ చివరకు శనివారం ప్రాణాలు వదిలాడు. 40 రోజుల క్రితం పాముకాటుకు గురై హైదరాబాద్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ప్రాణాలతో పోరాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుడు వాబయ్య మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ నవీద్ తెలిపారు. వారికి ఒక కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## శ్రీ మహాలక్ష్మి దేవిగా బంగారు మైసమ్మ తల్లి



**జడ్చర్ల, అక్టోబర్ 17 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబీ బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా 7వ రోజు శనివారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మహాలక్ష్మి అలంకరణ పురస్కరించుకుని మహిళా భక్తులు బంగారు మైసమ్మ తల్లికి భక్తి శ్రద్ధలతో ఒడిబియ్యం సమర్పించారు. కార్యక్రమంలో గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, విజయ్ కుమార్, పండ్ల దేవరాజ్, చరణ్, తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారి హన్వికను పరామర్శించిన అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి



**వనపర్తి, అక్టోబర్ 17 (జనంసాక్షి):** తీవ్ర జ్వరంతో బాధపడి చికిత్స అనంతరం కోలుకున్న జర్నలిస్టు తైలం అరుణ్‌రాజ్ కుమార్తె హన్వికను బీజేపీ నాయకుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అరుణ్‌రాజ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్బిరెడ్డి వెంకట్రెడ్డి, కేతూరి బుడ్డన్న, జిల్లా నాయకులు మనీ వర్ధన్ సాగర్, గజరాజుల తిరుమలేశ్, కొండోజు గోపీనాథ్, ఓం ప్రకాశ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటరు నమోదులో ధ్రువపత్రాల పరిశీలన

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 17(జనంసాక్షి);** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎస్ఐఆర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు, తదితర అంశాలపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 లకు సంబంధించిన దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న విచారణలను త్వరితగతిన పూర్తి చేసి, అవసరమైన వారికి



నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలను సకాలంలో చేపట్టాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. ఓటర్ల అర్హతలను నిర్ధారించే సమయంలో సంబంధిత పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన వారికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు, అనర్హమైన నమోదు లేదా డూప్లికేట్ వివరాలు లేకుండా సంబంధిత అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ లెవెల్ అధికారులు తమ



పరిధిలోని దరఖాస్తులు, ఓటర్ల వివరాలకు సంబంధించిన రికార్డులను భౌతిక పత్రాల రూపంలో సక్రమంగా నిర్వహించి, భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరచాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని సీఈఓ సూచించారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ దరఖాస్తులను ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో క్షుణ్ణంగా పరిశీలించి, నకిలీ, తప్పుడు, డూప్లికేట్ దరఖాస్తులు లేకుండా అర్హతలను నిర్ధారించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు.

## బతుకమ్మ చరిత్రను వివరించిన ఎంపీడీవో వరుణ్ తేజ్





**ఉప్పునుంతల, అక్టోబర్ 18 (జనంసాక్షి):** ఉప్పునుంతల మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో వరుణ్ తేజ్ బతుకమ్మ పండుగ చరిత్ర, సాంస్కృతిక విశిష్టతను వివరించి మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ పాటలు పాడుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ ఫిరోజ్ ఖాన్, ఇతర కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంతోనే పారదర్శక పాలన



**ఉప్పునుంతల, అక్టోబర్ 18 (జనంసాక్షి):** సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ తొమ్మిదో ఆవిర్భావ వేడుకలను ఉప్పునుంతల మండలంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మొగిలి శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజల చేతిలో శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నిధుల వినియోగం, గ్రామ పంచాయతీల ఖర్చుల వివరాలను ఈ చట్టం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల్లో జవాబుదారీతనం పెంచి, అవినీతిని అరికట్టి పారదర్శక పాలనకు ఈ చట్టం దోహదపడుతుందని వివరించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో సమాచార హక్కు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో గులాబీ జెండా ఎగరవేయాలి

- **మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి**



**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్17 (జనంసాక్షి):** ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ప్రతి వంద ఓట్లకు ఒక్కరు చొప్పున ఇంచార్జిలను నియమించి ఓట్ల నమోదుకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. త్వరలో జరగనున్న రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరేయాలని అన్నారు. అందుకోసం ఇప్పటి నుంచే పార్టీ నాయకులు, కార్యకర్తలు కసితో పనిచేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. రెండు స్థానాల్లో గెలిచి తీరాలని అన్నారు.

## ఏకగ్రీవంగా మహమ్మదాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక



**మహమ్మదాబాద్, అక్టోబర్ 17 (జనంసాక్షి):** మండల జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా మహమ్మదాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఆంధ్రజ్యోతి నాగరాజు, అధ్యక్షుడిగా సాక్షి బాలరాజ్, ఉపాధ్యక్షులుగా ఈనాడు దస్తయ్య, నమస్తే తెలంగాణ గోవర్ధన్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా అగ్నిధార వెంకటేష్, సహాయ కార్యదర్శిగా ఆంధ్రప్రభ దానకరి రవి, కోశాధికారిగా విజన్ ఆంధ్ర హన్మంత్, కార్యవర్గ సభ్యులుగా విజయక్రాంతి కొత్త గోపాల్, దిశా జె. విరాజి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని జర్నలిస్టులు సన్మానించి, ఐక్యతతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## స్వచ్ఛ జలధారతో తాగునీటి ట్యాంకుల శుభ్రత

### ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడో విడత కార్యక్రమం



**కల్వకుర్తి, అక్టోబరు 17(జనంసాక్షి):** ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ చేపట్టిన స్వచ్ఛ జలధార కార్యక్రమంలో భాగంగా శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు సంజాపూర్‌లో తాగునీటి నిల్వ ట్యాంకులను శుభ్రపరిచారు. ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో మూడో విడతలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జర్మన్ సాంకేతికతతో కూడిన ప్రత్యేక యంత్రాల సహాయంతో ట్యాంకుల్లో పేరుకు పోయిన మురికి, వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగించి శుభ్రం చేశారు. తాగునీటి నాణ్యతను మెరుగుపరచడంతోపాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో దశలవారీగా ట్యాంకుల శుభ్రత కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ చిత్తరి ఎల్లమ్మ శ్రీనివాసులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీనునాయక్, నిరంజన్, లక్ష్మయ్య, యువ నాయకుడు గణేష్ యాదవ్, ప్రశాంత్, రామకృష్ణ, నరేష్, శివతోపాటు గ్రామ పెద్దలు లక్ష్మయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులతో కాంగ్రెస్ కుట్ర: బీజేపీ నేతలు

- ఎస్ఐఆర్‌పై అబద్ధపు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 16 (జనంసాక్షి):** దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని బీజేపీ నాయకులు ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీని ఎదుర్కోలేకే కాంగ్రెస్ కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన రాహుల్ గాంధీ రాజకీయ ఉనికి కోసం ఎస్ఐఆర్‌పై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

**ఎస్ఐఆర్ రాజ్యాంగబద్ధ ప్రక్రియ...**

ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ) రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు మారినవారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓట్లు కలిగినవారి పేర్లను తొలగిస్తారని వివరించారు. ఎస్ఐఆర్ ద్వారా 13 కోట్ల ఓట్లు తొలగించారన్న రాహుల్ గాంధీ ఆరోపణలను వారు తప్పుబట్టారు. ఓటర్ల జాబితా సవరణపై ప్రజల్లో అపోహలు సృష్టించవద్దని సూచించారు.

గతంలో నీట్ పేపర్ లీక్ ఘటన సమయంలోనూ కాంగ్రెస్ పార్టీ అలజడి సృష్టించిందని ఆరోపించారు. అప్పట్లో కేంద్ర విద్యాశాఖ



మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కాంగ్రెస్ డిమాండ్ చేసిందని గుర్తుచేశారు. దేశంలో అస్థిరతకు తావివ్వకూడదని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి...**

కాంగ్రెస్ పాలనలోనూ పలుమార్లు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలు జరిగాయని బీజేపీ నేతలు గుర్తుచేశారు. కేరళలో కాంగ్రెస్ నాయకుడు రమేష్ చెన్నితల ఎస్ఐఆర్ ప్రక్రియపై చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. ప్రధాని మోదీకి ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్న ఆదరణను కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో మాట్లాడుతున్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, దేశ ప్రజలు దేశభక్తికి ప్రాధాన్యమిస్తారని బీజేపీ నాయకులు పేర్కొన్నారు.

# సోలార్ ప్లాంట్లలో కేబుల్ వైర్ల దొంగతనాలు.. ముఠా అరెస్ట్

- సీసీటీవీ ఆధారాలతో మూడు దొంగతనాల గుట్టురట్టు

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 17 (జనంసాక్షి):** సోలార్ విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని కేబుల్ వైర్లను దొంగిలిస్తున్న ముఠా వ్యవహారాన్ని పోలీసులు ఛేదించారు. మర్పల్లి, జోగిపేట, మునిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధుల్లో జరిగిన మూడు దొంగతనాలకు సంబంధించి సీసీటీవీ దృశ్యాలు, అనుమానాస్పద వాహనాల కదలికలు, ఇతర ఆధారాల ద్వారా నిందితుల ఆచూకీ గుర్తించినట్లు మునిపల్లి ఎస్ఐ అరవింద్ తెలిపారు.

మునిపల్లి మండలం పెద్ద చెలమడ గ్రామ సమీపంలోని సోలార్ విద్యుత్ కేంద్రంలో అక్టోబర్ 11న కేబుల్ వైర్ల దొంగతనంపై ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో మర్పల్లి మండలం దుర్గలపల్లి శివారులో అక్టోబర్ 2న, ఆందోల్ మండలం డాకూర్ గ్రామ సమీపంలో అక్టోబర్ 6న జరిగిన దొంగతనాలతోనూ సంబంధం ఉన్నట్లు గుర్తించారు.

నిందితులు పటాన్‌చెరులోని బండ్లగూడ సమీపంలో సమావేశమై ఆటోలో ఆయా ప్రాంతాలకు వెళ్లి సోలార్ కేంద్రాల్లోని కేబుళ్లను కత్తిరించి తరలించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. డాకూర్ వద్ద సోలార్ కేంద్రం కేబుళ్లతో పాటు నాలుగు బోరు మోటార్లకు సంబంధించిన వైర్లను కూడా దొంగిలించినట్లు పోలీసులు గుర్తించారు.



దొంగిలించిన కేబుళ్లను నాగసానిపల్లి సమీపంలోని గట్టు ప్రాంతానికి తరలించి, రబ్బరు కవచాన్ని కాల్చి రాగి తీగలను వేరు చేసినట్లు తెలిపారు. అనంతరం జీడిమెట్లలోని స్క్రాప్ వ్యాపారి మహమ్మద్ జిల్లాని వద్ద విక్రయించినట్లు విచారణలో వెల్లడైంది. వాంగ్మూల వివరాల ప్రకారం, కిలో రాగి తీగకు రూ.1,150 చొప్పున మొత్తం 125 కిలోలకు రూ.1,43,750 చెల్లించినట్లు పేర్కొన్నారు. ఈ లావాదేవీపై పోలీసులు ఇతర ఆధారాలతో ధ్రువీకరణ చేపడుతున్నారు.

ఈ ఘటనలపై మర్పల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 117/2026, జోగిపేటలో 234/2026, మునిపల్లిలో 147/2026 కింద భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 303(2) ప్రకారం కేసులు నమోదయ్యాయి. దర్యాప్తు ఆధారంగా తదుపరి చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఐ అరవింద్ తెలిపారు.

# శ్రీ సరస్వతి దేవి భక్తులకు దర్శనమిచ్చిన ముమ్మాదేవి



**రాయికోడు,అక్టోబర్ 17(జనంసాక్షి):** మండల కేంద్రమైన రాయికోడ్ లోని ముమ్మాదేవి ఆలయంతో పాటు మండలంలోని పలు గ్రామా లలో దేవి నవరాత్రి మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.ఈ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏడవ రోజు అయిన శనివారం శ్రీ సరస్వతి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు అర్చకులు శాస్త్రోక్తంగా అమ్మవారికి పలు పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అంద జేశారు.రైకోడ్ లోని ముమ్మాదేవి ఆలయంలో నిర్వాహకులు రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు.దేవాలయం వద్ద ప్రతిరోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల కోలాటాలు ఆటపాటలు, భజన కీర్తనలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు అన్న ప్రసాద కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వా హకులతో పాటు గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల భజన భక్తులు, తదితరులు పాల్గొన్నారు..



# సద్దులతో ముగిసిన బతుకమ్మ సంబురం



**శివ్వంపేట, అక్టోబర్ 17 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని వివిధ గ్రామాలతో మండల కేంద్రమైన శివ్వంపేట తో పాటు గా మండల పరిధి లోని ఎదుల్లాపూర్ గ్రామాల్లో శనివారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా మహిళలు ఉదయం వారి వారి నివాసాలలో శుద్ధి కార్యక్రమాలు చేపట్టుకొని, వివిధ ప్రాంతాల నుంచి రంగురంగుల పూలను సేకరించి, బతుకమ్మలను అద్భుతంగా పేర్చి, సాయంత్రం బతుకమ్మలను పసుపు, కుంకుమ బొట్లతో అలంకరించి, గౌరమ్మను సైతం అద్భుతంగా తీర్చిదిద్దారు. చివరగా బతుకమ్మలను స్థానికంగా ఉన్న చెరువులలో పోయిరా బతుకమ్మ అంటూ నిమజ్జనం చేసి, వాయినాలు అందిపుచ్చుకుంటూ, పప్పు పలారాలు సంతోషంగా పంచి పెట్టుకున్నారు. మండల కేంద్రమైన శివంపేటలో ట్రాక్టర్ పై ఏర్పాటు చేసిన 12 ఫిట్ల పెద్ద బతుకమ్మ గ్రామస్తులను మహిళా సోదరీమణులను ఎంతగానో ఆకట్టుకున్నది. డీజే ముందు బతుకమ్మ ఆటపాటలతో యువతులు ఉత్సాహంగా బతుకమ్మ ఆటలు ఆడారు.

# ఎల్‌నినోను ఎదుర్కొందాం... కరువును పారద్రోలుదాం

**ప్రత్యేక పూజలు.. ఐక్యతతో ముందుకు...**

ఈ విపత్కర కరువు పరిస్థితిని సులభంగా ఎదుర్కొనేందుకు మన కుటుంబాలన్నీ కలిసి సాధ్యమైనంత వరకు శ్రీ అన్నపూర్ణాదేవి అష్టకాలను పఠించడం ఎంతో శ్రేయస్కరం. అలాగే వర్షాల కోసం వరుణ దేవుడిని, సృష్టికి మూలమైన ప్రకృతి మాత పార్వతీ దేవిని మనసారా ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు చేద్దాం. ఈ కష్టకాలం తొలగిపోయి లోకమంతా సుభిక్షంగా ఉండాలని, "సర్వేజనా సుఖినో భవంతు" అని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా వేడుకుందాం. ఈ విపత్కర సమయంలో మనమందరం ఐక్యంగా ఉంటూ ఒకరికొకరు తోడుగా నిలుద్దాం. ప్రకృతిని గౌరవిద్దాం, వనరులను పొదుపు చేద్దాం. నీటిని పరిరక్షిద్దాం. ప్లాస్టిక్‌ను తరిమికొడదాం. ఎల్‌నినోను ఎదుర్కొందాం.. కరువును పారద్రోలుదాం. విజయదశమి విజయాలను ఆస్వాదిద్దాం. సంప్రదాయ పండుగల పరమార్థాన్ని భావితరాలకు అందిద్దాం.

# దోమడుగులో దుర్గమ్మకు వైభవంగా మహాలక్ష్మి హోమం



**గుమ్మడిదల, అక్టోబర్ 17 (జనంసాక్షి):** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గమ్మ ఆలయం వద్ద మహాలక్ష్మి హోమం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాదం పంపిణీ చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని గోవర్ధన్ గౌడ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శరన్నవరాత్రులు..

# మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు



**కొల్చారం, అక్టోబర్ 16 (జనంసాక్షి):** శరన్నవరాత్రుల్లో భాగంగా కొల్చారం శివాలయ ప్రాంగణంలోని దుర్గామాత ఆలయంలో ఏడో రోజు అమ్మవారు మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్లోరి అనూష కిరణ్, ఆకుల రుక్మిణి-సిద్ధిరాములు దంపతులు పురోహితులు కొఆచల శ్రీనివాస్ శర్మ వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రసాదం స్వీకరించారు. మాలధారణ స్వాములు, నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్‌లో వైభవంగా రుద్ర హోమం





**కొల్చారం, అక్టోబర్ 17 (జనంసాక్షి):** దేవి నవరాత్రుల సందర్భంగా కిష్టాపూర్ గ్రామంలోని మల్లికార్జున ఆలయ మండపంలో శ్రీకృష్ణ మల్లికార్జున దుర్గాభవాని నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రుద్ర హోమం, కుంకుమార్చన, అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అమ్మన్నగారి కృష్ణశర్మ ఆధ్వర్యంలో ఐదుగురు బ్రాహ్మణులు వేదమంత్రాలతో నవగ్రహ, మహాగణపతి, రుద్ర హోమాలు నిర్వహించారు. నెయ్యిని ఆజ్యంగా సమర్పించడం హోమంలో విశిష్టమని వేదపండితులు వివరించారు. భక్తులు, కమిటీ సభ్యులు, మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

# వరిగుంతంలో ఘనంగా బోనాల వేడుకలు





**కొల్చారం, అక్టోబర్ 17 (జనంసాక్షి):** మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో జై దుర్గాభవాని, దుర్గమ్మ కమిటీ ఆధ్వర్యంలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ ఆలయం సమీపంలో మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించి వనదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు గ్రామ ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



### వీరన్నపేట పంచాయతీ

## సిబ్బందికి నూతన వస్త్రాలు

- రూ.15 లక్షల ప్రమాద బీమా

**చేర్యాల, అక్టోబర్ 18 (జనంసాక్షి):** సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని శనివారం వీరన్నపేట గ్రామ పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేయడంతో పాటు రూ.15 లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శైలజ శివశంకర్, ఉప సర్పంచ్ కిరణ్ కుమార్, వార్డు సభ్యులు భవాని నరేష్, పంచాయతీ కార్య దర్శి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రి వేడుకలు

- 15వ ఏడాది ఉత్సవాలు.. అమ్మవారిని దర్శించుకున్న జ్యోతి పాండే



**కీసర, అక్టోబర్ 17 (జనంసాక్షి):** దమ్మాయిగూడ డివిజన్ పరిధి లోని లక్ష్మీనగర్ కాలనీ శశాంక్ ఎన్‌క్లేవ్‌లో జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. 15వ సంవత్సరం వేడుకల్లో భాగంగా నాగారం డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి పాండే, జయశ్రీ, శారద పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి పాండే మాట్లాడుతూ.. దేవి శరన్నవరాత్రులు భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకలని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి పండుగలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించ డంతో పాటు ఐకమత్యాన్ని చాటుతాయని పేర్కొన్నారు. జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరుసగా 15వ ఏడాది ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు చేశా రు. ఉత్సవాల నిర్వహణను అసోసియేషన్ నిర్వాహకులు చందు, సంపత్, సురేష్, నవీన్ పర్యవేక్షిస్తున్నారు.

## కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు.. సందడిగా పాల్గొన్న అధికారులు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా, ప్రకృతి ఆరాధనకు, సామాజిక ఐక్యతకు చిహ్నంగా నిలిచే బతుకమ్మ సంబరాలు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. వివిధ శాఖల అధి కారులు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. జిల్లా రెవెన్యూ శాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ, భూగర్భ జలశాఖ, కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.

రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ పాటలతో పండుగ వాతా





వరణాన్ని నెలకొల్పారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా వైద్యా రోగ్య శాఖ అధికారి ఆనంద్‌తో పాటు వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ భూ పత్రాల కేసులో ఇద్దరు అరెస్ట్

- రాంపల్లి ప్లాట్ విక్రయానికి నకిలీ పత్రాల వినియోగం..

**కీసర, అక్టోబర్ 17 (జనంసాక్షి):** రాంపల్లి గ్రామంలోని ఓ ప్లాట్‌కు సంబంధించి నకిలీ భూ పత్రాలను సృష్టించి, వాటి ఆధారంగా విక్రయించేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై ఇద్దరిని కీసర పోలీసులు అరెస్ట్ చేశారు. సర్వే నంబర్ 402లోని ప్లాట్ నంబర్ 34కు సంబంధించిన పత్రాలపై వచ్చిన ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కీసర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న డి.సోనీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. డాక్యుమెంట్ నంబర్ 720/1982కు సంబంధించిన పత్రాలను పరిశీలించగా, అసలు రిజిస్ట్రేషన్ రికార్డుల్లోని వివరాలకు, సమర్పించిన పత్రాల్లోని వివరాలకు పొంతన లేదని గుర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అసలు డాక్యుమెంట్ నాగారం గ్రామంలోని మరో ఆస్తికి సంబంధించిందని, అందులోని వివరాలను రాంపల్లి ప్లాట్‌కు అన్వయిస్తూ పత్రాలు సమర్పించినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నకిలీ పత్రాల తయారీ, వాటి వినియోగం, ప్లాట్ విక్రయానికి చేసిన ప్రయత్నాలకు సంబంధించి ఆధారాలు సేకరించినట్లు తెలిపారు.

కేసులో నిందితులుగా పేర్కొన్న మహమ్మద్ ఖదీర్ (ఎ2), రెగు రాజు (ఎ4)లను శుక్రవారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి కేసుకు సంబంధించిన పత్రాలు, నోటరీ స్టాంప్ పేపర్లు, మొబైల్ ఫోన్లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.





**ఆస్తుల కొనుగోలులో అప్రమత్తత అవసరం...**

ఈ వ్యవహారంలో ఇతరుల ప్రమేయంపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తు న్నారు. స్థిరాస్తి కొనుగోలు చేసే సమయంలో సంబంధిత రిజిస్ట్రేషన్ రికార్డులు, లింక్ డాక్యుమెంట్లు, యాజమాన్య హక్కులు, ఇతర సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించడం అవసరం. అనుమానాస్పద పత్రాలు లేదా ఆస్తి మోసాలకు సంబంధించిన సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని పోలీసులు సూచిస్తున్నారు.

## యాచారంలో బంతిపూల ధరలు నేలచూపులు...

- నష్టాల్లో రైతులు

**యాచారం, అక్టోబర్ 17(జనం సాక్షి):** యాచారం మండలంలో బంతి పూల సాగు చేసిన రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. మార్కెట్‌లో కనీస గిట్టుబాటు ధర లేకపోవడంతో అన్నదాతలు విలవిలలాడుతున్నారు. మండలం లోని నడికుడి కృష్ణ అనే రైతు తన



రెండు ఎకరాల భూమిలో బంతి పూల తోటను సాగు చేశారు. ఎంతో కష్టపడి పంటను చేతికి తెచ్చినా, ప్రస్తుతం మార్కెట్‌లో ధరలు పూర్తిగా పడిపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి పెట్టి సాగు చేస్తే, కనీసం కూలీల ఖర్చులు మరియు రవాణా ఛార్జీలు కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోయారు. ప్రభుత్వం స్పందించి బంతి పూల సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, లేదా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.



## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- కీసర సీఐ ఎలక్షన్ రెడ్డి

**కీసర, అక్టోబర్ 17 (జనంసాక్షి):** బతుకమ్మ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాన్ని నింపాలని, తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని కీసర పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి ఆకాంక్షించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కమిషనర్ సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు కీసర పోలీసుల ఆధ్వర్యంలో కీసర గ్రామ పరిధిలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను పోలీసు సిబ్బంది ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకున్నారు.




ఈ సందర్భంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలతో సందడి చేశారు. పండుగ వాతావరణంలో సిబ్బంది ఆనందోత్సాహాల మధ్య వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి పోలీసు సిబ్బంది తరఫున తెలంగాణ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభా కాంక్షలు తెలియజేశారు.

